ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

నంద్యాల 5
జిల్లా వార్తలు
శనివారం 28 జనవరి 2023

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్లగడ్డ, బనగానపల్లె	- 9985411377

యువగళం.. మన దళం

నారా లోకేష్ పాదయాత్రకు తరలిన టీడీపీ నాయకులు

లోకేశ్ పాదయాత్ర బహిరంగ సభలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎన్ఎండీ ఫరూక్, ధర్మవరం సుబ్బారెడ్డి తదితరులు

నంద్యాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుప్పం నుంచి శుక్రవారం మొదలు పెట్టిన 'యువగళం' పాదయాత్రకు టీడీపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నంద్యాల నియోజవర్గం నుంచి ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూఖ్, నియోజవర్గ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ నుంచి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, ఆత్మకూరు నుంచి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, డోన్ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి వెళ్లారు. ఈ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు కూడా భారీగా తరలి వెళ్లారు. రెండు నెలల కిందట టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కర్నూలులో చేపట్టిన పర్యటన విజయవంతం కావడం టీడీపీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతో లోకేశ్ పాదయాత్రలో ఆయనతో కలిసి నడిచేందుకు బయలుదేరారు. కొన్ని సర్వేల్లో తమకు ఎదురు గాలి వీస్తోందని తెలిసి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించింది. అనేక షరతులతో అనుమతులిచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజయమన్న భావన అందరిలోనూ వచ్చింది. ఇప్పటికే 'రాష్ట్రానికి ఇదేం ఖర్మ' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇలా అన్ని వైపులా టీడీపీకి కనిపిస్తున్న అనుకూలాంశాలకు లోకేశ్ 400 రోజుల పాదయాత్ర మరింతగా కలిసి వస్తుందని టీడీపీ జిల్లా శ్రేణులు భావిస్తున్నాయి. దీంతో నియోజకవర్గాల నుంచి నాయకులు తమ అనుయాయులతో కలిసి కుప్పం చేరుకుని లోకేశ్ పాదయాత్రలో పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర బహిరంగ సభలో నంద్యాల జిల్లా టీడీపీ నేతలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

నంద్యాల మున్సిపాల్టీలో ఏసీబీ దాడులు

- పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాల్లో విస్తృత తనిఖీలు
- 14400కు ఫిర్యాదుతో స్పందించిన అధికారులు
- ప్రతి ఫైల్‌కు ఓ రేటుతో సిబ్బంది దండా

ప్రతి ఫైల్‌కు ఓ రేటు..

మున్సిపాల్టీ పరిధిలో మొత్తం 42వార్డులు ఉన్నాయి. సచివాలయ వ్యవస్థ ఏర్పడ్డాక భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్ధీకరణ, కొత్త భవనాలకు పన్నుల విధింపు ఇలా ప్రతి అంశాన్ని సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. సచివాలయాల్లో అప్‌లోడ్ అయిన ఫైళ్లు మున్సిపల్ కార్యాలయంలోని విభాగాలకు ఆన్‌లైన్‌లోనే సెక్షన్ ఇన్‌చార్జిల పరిశీలనకు చేరుతాయి. సెక్షన్ ఇన్‌చార్జిలు, సంబంధిత అధికారుల పరిశీలన పూర్తయిన తరువాత అనుమతుల మంజూరు, నిరాకరణ తదితర నిర్ణయాలు తీసుకుంటారు. అనుమతులు మంజూరైతే ఆన్‌లైన్ ద్వారానే సచివాలయాలకు వెళ్లి దరఖాస్తుదారులు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి. భవన నిర్మాణాల అనుమతుల కోసం సచివాలయాల నుంచి అప్‌లోడ్ అయిన దరఖాస్తులను పట్టణ ప్రణాళిక, రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సిబ్బంది కుమ్మక్కై పరిశీలనలో తాత్సారం చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అనుమతుల కోసం పట్టణ ప్రణాళిక విభాగంలోని సిబ్బందిని సంప్రదించాక.. వారు ఫైల్‌కు ఓ రేటు వంతున ముడుపులు తీసుకొని, నేరుగా సచివాలయాలకు వెళ్లి దగ్గరుండి అప్‌లోడ్ చేయించి, అనుమతులు మంజూరు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రెవెన్యూ సెక్షన్‌లో ఆస్తుల క్రయవిక్రయాలకు సంబంధించిన లావాదేవీలు జరిగినప్పుడు యజమానుల పేరు మార్పులకు ఫైల్‌కు రూ.వేలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాల్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ అధికారులు రంగంలో దిగి విచారణ చేయడం అధికార వర్గాల్లో కలకలం రేపింది.

నంద్యాల టౌన్, జనవరి 27 : నంద్యాల మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాల్లో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శివనారాయణస్వామి నేతృత్వంలోని బృందం ఈ తనిఖీల్లో పాల్గొంది. నివాస గృహాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య పరమైన భారీ భవంతుల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడంలో, కొన్ని భవనాలను క్రమబద్ధీకరించడంలో సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారనే ఫోన్‌కాల్ ఫిర్యాదు మేరకు ఆకస్మిక తనిఖీకి ఏసీబీ అధికారులు వచ్చారు. సాయంత్రం 4గంటల సమయంలో ఏసీబీ బృందం మున్సిపల్ కార్యాలయంలోకి అడుగుపెట్టింది. పట్టణ ప్రణాళిక, రెవెన్యూ సెక్షన్లలోకి వెళ్లి తలుపులు మూసి రికార్డులను తనిఖీ చేశారు. రెండు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని పూర్తిస్థాయిలో విచారించారు. తనిఖీలు జరుగుతున్న సమయంలో ఇతరులను ఎవరినీ లోపలికి అనుమతించలేదు. రాత్రి పొద్దుపోయే వరకు ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు. శనివారం కూడా తనిఖీలు కొనసాగించాలని అధికారులు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం.

టౌన్ ప్లానింగ్ అధికారి రాజెమ్మను విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ

లంచమడిగితే ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది లంచమడిగితే ప్రజలు ఫిర్యాదు చేయాలి. 14400కు ఫోన్‌కాల్ ద్వారా లేదా 14400 యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అవినీతి, అక్రమాల నియంత్రణకు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాం. **- శివనారాయణస్వామి, ఏసీబీ డీఎస్పీ**

చలో సిద్ధేశ్వరం

బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నిర్మించాల్సిన ప్రాంతం ఇదే..

- కృష్ణానదిపై ఐకానిక్ వంతెన వద్దు
- బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
- నేడు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన

నేడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి నేతృత్వంలో చలో సిద్ధేశ్వరం

రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి నేతృత్వంలో ఐకానిక్ వంతెనకు బదులు బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నిర్మాణం కోసం శనివారం చలో సిద్ధేశ్వరం పేరిట ప్రజాప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాయలసీమలోని అన్ని జిల్లాల్లో ఆయన పర్యటించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా సిద్ధేశ్వరం వద్ద చలో సిద్ధేశ్వరం పేరిట భారీ ప్రజాప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ ప్రజాఉద్యమానికి రాయలసీమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని బైరెడ్డి పిలుపు ఇచ్చారు.

ఆత్మకూరు/ నందికొట్కూరు, జనవరి 27: రాయలసీమలో కరువు కష్టాలు తీరాలంటే ఏపీ, తెలంగాణ సరిహద్దులోని సిద్ధేశ్వరం వద్ద కృష్ణానదిపై బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాయకత్వంలో మరో ఉద్యమం ముందుకు వచ్చింది. సిద్ధేశ్వరం అలుగు నిర్మించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నేతృత్వంలో 2016 నుంచి ప్రజా ఉద్యమం కొనసాగుతూ ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సిద్ధేశ్వరం వద్ద రూ.1082.56 కోట్లతో దేశంలోనే తొలి ఐకానిక్ బ్రిడ్జి(తీగల వంతెన) నిర్మాణానికి ముందుకు వచ్చింది. దీనికి తొలివిడతగా రూ.436 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ బ్రిడ్జి వల్ల రాయలసీమ ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు ఉండదని, ఐకానిక్ బ్రిడ్జికి బదులు విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ తరహాలో బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇటీవల రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాయకత్వంలో మరో ప్రజాఉద్యమం మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ఎగువన సిద్ధేశ్వరం వద్ద కృష్ణానదిపై రూ.700 కోట్ల వ్యయంతో బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నిర్మిస్తే రాయలసీమకు 70 టీఎంసీల నీరు నిలిచే అవకాశం ఉంది. దీనికితోడు ఇటీవల శ్రీశైలం డ్యామ్ ముందు భారీ గొయ్యి(ప్లంజ్‌పూల్) ఏర్పడటమే కాకుండా జలాశయంలో భారీగా పూడిక పేరుకుపోవడంతో ప్రాజెక్ట్‌కు ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ముందు మరో రిజర్వాయర్ నిర్మిస్తే దీనికి భద్రత ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సిద్ధేశ్వరం వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపడితే శ్రీశైలం ప్రాజెక్ట్‌కు ముప్పు తప్పించడమే కాక రాయలసీమ ప్రాజెక్ట్‌లకు సాగు, తాగునీటి పుష్కలంగా అందివచ్చునని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ప్రతినిధులు చెబుతున్నారు.

మరో అవకాశం

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 167కె జాతీయ రహదారి నిర్మాణం సిద్ధేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుకు మరో సారి అవకాశంగా ఇచ్చింది. హైదరాబాదు నుంచి నంద్యాలకు 80 కి.మీటర్ల మేర దూరం తగ్గించేందుకు సోమశిల, సిద్ధేశ్వరం వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జిని రూ.1200 కోట్లతో నిర్మించాలని కేంద్రం తలపెట్టింది. అయితే ఈ తీగల వంతెన వల్ల సీమ కరువు తీరదని రాయలసీమ మేధావులు నాయకులు బ్రిడ్జి కమ్ బ్యారేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఐకానిక్ వంతెనకు అయ్యే ఖర్చు కంటే బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం రూ.700 కోట్లతో పూర్తి అవుతుందని అంటున్నారు.

చరిత్రలో సిద్ధేశ్వరం

సిద్ధేశ్వరం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి 1958లోనే ప్లానింగ్ కమిషన్ అనుమతి ఇచ్చింది. కానీ ఆ ప్రాజెక్టు రూపుదాల్చలేదు. ఆ తర్వాత నాగార్జున ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టులను నిర్మించారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఉంటే రాయలసీమకు అవసరమైనన్ని నికర జలాలు అందేవి. లక్షల ఎకరాలు సస్యశ్యామలమయ్యేవి. 1962లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదన వచ్చింది. ఇది కేవలం విద్యుచ్ఛక్తికి మాత్రమే ఉపయోగపడే ప్రాజెక్టు. రాయలసీమకు సాగునీరు, తాగు నీరు ఇచ్చే సిద్ధేశ్వరం ప్రాజెక్టు బదులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించారు. 1973లో సిద్ధేశ్వరం ప్రాజెక్టు కార్యాచరణ సంఘం స్థాపించారు. మర్రి చెన్నారెడ్డి హయాంలో శ్రీశైలం కుడి ఒడ్డు కాలువ ద్వారా పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమకు నీరందించే అంగీకారం కుదిరింది. 1981లో ప్రణాళికా సంఘం ఆమోదం లభించింది. అవేవీ అమలులోకి రాలేదు. 1983లో వెలుగోడులో తెలుగుగంగ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. బ్రిటిష్ పాలనలో 1890లో మెకంజీ సిఫారసులతో మొదలైన సిద్ధేశ్వరం ప్రాజెక్టు 1959లో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రంలో... ఆ తర్వాత అవతరించిన ఆంధ్రప్రదేశ్‌లో వంచనకు గురైంది.

సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం కోసం కదిలిన జనం(ఫైల్)

రాయలసీమ సాగునీటి సమితి

ఈ మొత్తానికి పరిష్కారంగా సిద్ధేశ్వరం అలుగు నిర్మించాలని 2016 నుంచి రాయలసీమ సాగునీటి సమితి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి ఉద్యమం నడుస్తోంది. ఆనాడు పోలీసులు ఎక్కడిక్కడ నాయకులను అడ్డుకున్నా సిద్ధేశ్వరం ప్రజా శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వానికి ఎన్ని నివేదికలు ఇచ్చినా.. ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం కనిపించలేదు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత అమ్మన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిని చదువుకొందుటకు బంగారు ఆభరణాల్ని తనఖా ("మార్టగా" పొందిన వారి ఆదాయ మొత్తములను చెల్లించడంలోవారిగా లగ్గిన చేర్చవలసిన రుణగ్రహీతల కోసమును ఆర్థి చేయడమే. తమ బకాయిని తిరిగి చెల్లించలేదో, పైభవనములందు తప్పనిసరి పరిస్థితిలో, ఫిబ్రవరి 08, 2023న తనఖా చేయబడ్డ బంగారు ఆభరణములను మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందుగా ఏమాత్రం తొందర బాగాదు తొలగించు / వేలము తేదీ: చెల్లు చెల్లుము ICICI బ్యాంక్ బిడ్డింగ్ ప్లాట్‌ఫారమ్ ఇ-వేలము ఇన్‌సైట్ ద్వారా మ.12.00 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.icicisecurities.com/ లో రిజిస్టరయిందుకు సవరణ గమనిక సంబంధిత కొరకు దగ్గర ఉన్న బ్రాంచ్ ఆఫీసులో ఎటువంటి రుణగ్రహీత మరణించినా వారసులందరు ఉన్న సందర్భము లేదా